# ఉపాధ్యాయులకు బీఆర్‌ఎస్ సర్కారు అండ

**ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి**



ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వినిత

ఆర్మూర్, అక్టోబర్8: ఉపాధ్యాయులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ప్రాథమిక సభ్యులు ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులతో ఆదివారం పట్టణంలోని ఎంఆర్ గార్డెన్స్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా అంతర్జాతీయ గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రానున్న ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలవాలని జీవన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితా పవన్, వైస్ చైర్మన్ షేక్ మున్నా, పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, నందిపేట మండల అధ్యక్షుడు కిషన్, ప్రధాన కార్యదర్శి తిరునగరి ప్రసాద్, డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మణ్‌పటేల్, మాక్లూర్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బాల్కొండ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, ఆర్మూర్, నందిపేట, మాక్లూర్ మండల విద్యాధికారులు రాజగంగారామ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజగంగారెడ్డి, హెచ్ఎంలు సీతయ్య, కుంట శ్రీనివాస్‌రెడ్డి, చలం తదితరులు పాల్గొన్నారు.

**మానస సేవే మాధవ సేవ**

ఆర్మూర్, అక్టోబర్8: మానవ సేవయే మాదవ సేవ అన్న మాటలకు నిర్వచనం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అని ఆర్మూర్ ఎమ్మెల్యే , పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలోని మల్లన్న ఆలయ కల్యాణ మండపంలో ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మానవత్వపు పరిమళం-2023 కార్యక్రమాన్ని శనివార రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి జీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఇందూర్ యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయానికి 500గజాల స్థలం రూ.20లక్షల నగదు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలూర్ సర్పంచ్ కళ్లెం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, గౌరవ అధ్యక్షుడు దారం గంగాధర్, వీడీసీ అధ్యక్షుడు గణపతి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కుమ్రం భీమ్ విగ్రహావిష్కరణ**

ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామంలో ఆదివాసీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుమ్రం భీమ్ విగ్రహాన్ని ఆదివారం ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, ఆదివాసీ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

**యువకులకు సన్మానం**

నందిపేట్, అక్టోబర్8: మండలంలోని వన్నెల్(కె) గ్రామానికి చెందిన సలిగంటి సాయికుమార్, ఉదగిరి అజయ్ అగ్నిపథ్‌కు ఎంపికయ్యారు. ఈ మేరకు యువకులను ఆదివారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి సన్మానించారు. దేశసేవ కోసం యువత ఆర్మీలో చేరేందుకు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. దేశ సేవ చేయాలన్న సంకల్పం అదృష్టమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాట్పపల్లి కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ వాకిడి కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కొలువులు.. సీఎం కేసీఆర్ పుణ్యమే





సాటాపూర్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికైనయువతను సన్మానిస్తున్న సర్పంచ్ వికార్‌పాషా, నాళేశ్వర్‌లో సన్మానిస్తున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం

రెంజల్, అక్టోబర్ 8: కానిస్టేబుల్ కొలువులు సీఎం కేసీఆర్ పుణ్యంతోనే వచ్చాయని పేర్కొంటూ ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికైన వీరన్నగుట్ట సర్పంచ్ బైండ్ల రాజు భావోద్వేగానికిగురై కంటతడి పెట్టుకోవడం అందరినీ చలింపజేసింది. ఆదివారం సాటాపూర్ రైతు వేదిక భవనంలో సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు, సర్పంచ్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువతను సన్మానించారు. ఈసందర్భంగా వీరన్నగుట్ట సర్పంచ్ బైండ్ల రాజు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి చేతులు దులపుకుందని అన్నారు. కొలువులు భర్తీ చేసి యువతకు మేలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. అనంతరం కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన వీరన్నగుట్ట సర్పంచ్ బైండ్ల రాజు, సాటాపూర్‌కు చెందిన సుంకరి శివకుమార్, గుర్రాల అజయ్, ఇర్ఫాన్ అహ్మద్, అదే గ్రామానికి అనిసాఫాతిమా ఇటీవల నీట్‌లో ఫ్రీ సీటు సాధించిన వారిని సర్పంచ్ వికార్‌పాషా జ్ఞాపికలు బహూకరించి సన్మానించారు. అంతకు ముందు సిక్కింలో మృతి చెందిన ఆర్మీ జవాన్ నీరడి గంగాప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాలు మౌన పాటించారు. కార్యక్రమంలో మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**నవీపేట మండలంలో..**

నవీపేట, అక్టోబర్ 8: కానిస్టేబుల్ ఫలితాల్లో నాళేశ్వర్ గ్రామానికి చెందిన అజయ్, శ్వేత, రాధిక, సోని ఎంపిక కావడంతో గ్రామస్తులు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాగాజీ లక్ష్మణ్, ఎంపీటీసీ శ్యామల, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఎడపల్లిలో కానిస్టేబుల్‌గా ఎంపికైన మిర్యాల భార్గవిని సన్మానిస్తున్న పదో తరగతి 97 బ్యాచ్ విద్యార్థులు

**ఎడపల్లి మండలంలో..**

ఎడపల్లి, అక్టోబర్ 8: మండల కేంద్రంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన మిర్యాల భార్గవిని పదో తరగతి 97 బ్యాచ్ విద్యార్థులు సన్మానించారు. వారు మాట్లాడుతూ.. భార్గవి తల్లిదండ్రులు గంగాప్రసాద్, విజయ పేద కుటుంబం అయినప్పటికీ స్టీల్ సామాను వ్యాపారం చేస్తూ ఇద్దరు కూతుర్లు, కుమారుడిని కష్టపడి చదివించారని అన్నారు. వారిలో పెద్ద కూతురు భార్గవి కష్టపడి చదివి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిందని అభినందించారు. ఉద్యోగ కర్తవ్య నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేస్తూ అందరి మన్నలను పొందాలని కోరారు. యువకులు శ్రీనివాస్, సంతోష్, లక్ష్మణ్, విజయ్, గౌస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధుల వరద



దోంచందలో ఎస్సీ మాదిగ సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఏర్గట్ల, అక్టోబర్ 8: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు పుష్కలంగా మంజూరవుతున్నాయని ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లే రాజేశ్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణానందం అన్నారు. మండలంలోని దోంచంద గ్రామంలో మంత్రి సహకారంతో మంజూరైన రూ.5లక్షల నిధులతో ఎస్సీ మాదిగ సంఘ భవన నిర్మాణానికి వారు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులను మంత్రి వేముల చేస్తున్నారని, గ్రామాల్లోని అన్ని కుల సంఘాలకు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. మంత్రిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచులు గద్దె రాధాగంగారాం, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగిరెడ్డి రాజేందర్, సంఘ సభ్యులు మహేశ్, సతీశ్, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ లావణ్య లింగాగౌడ్

బాల్కొండ, అక్టోబర్ 8: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో మండల కేంద్రం అభివృద్ధి చెందుతున్నదని ఎంపీపీ లావణ్యా లింగాగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. జడ్పీహెచ్ఎస్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ప్రజల సౌకర్యార్థం రూ.5లక్షలతో ప్రజా మరుగుదొడ్లు నిర్మించేందుకు భూమిపూజ, అంబేద్కర్ కాలనీలోని వైకుంఠధామంలో రూ.3లక్షలతో స్నానాల ఘట్టానికి భూమిపూజ, తహసీల్దార్ కార్యాలయంలో రూ.1.25 లక్షలతో హైమాస్ట్ లైట్లు, పోచమ్మగల్లిలోని హనుమాన్ మందిరం వద్ద రూ.1.25 లక్షలతో హైమాస్ట్‌లైట్లు, వినాయక్‌నగర్ సఫీల్‌కట్ట పక్క వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భూస సునీత, పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ చర్చిలో 'మెడికల్ సండే'



చర్చిలో క్యాండిల్స్ వెలిగించి, ప్రతిజ్ఞ చేస్తున్న నర్సింగ్ సిబ్బంది

శక్కర్‌నగర్, అక్టోబర్ 8: బోధన్ పట్టణం ఆచన్‌పల్లిలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం మెడికల్ సండే కార్యక్రమం నిర్వహించారు. చర్చిలో క్యాండిల్స్ వెలిగించిన నర్సింగ్ సిబ్బంది చేత చర్చి ఫాదర్ ముల్కల ప్రభాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోగికీ వైద్యం అందించడం కన్నా, వైద్య సిబ్బంది ఇచ్చే భరోసా, మాటలే వారికి నిజమైన మందులని ఆయన అన్నారు. ప్రతి రోగికీ సేవలు అందించడమే కాకుండా వారితో ప్రేమపూర్వకంగా మాట్లాడి, వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం పలువురు నర్సింగ్ సిబ్బందికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు దమ్మల్ల జ్యోతిరాజ్, ఎడ్వర్డ్ ముల్లర్, సుదీప్, పుష్పరాజ్, ఆర్పీ దాస్, రవి, అనిల్, జ్ఞానేశ్వర్, బర్నాబాస్, నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.